# శివ స్వాములపై లాఠీ-ఛార్జ్ ప్రభుత్వ అహంకారానికి నిదర్శనం..!

**-శ్రీశైలం ఘటన సిగ్గుచేటు.. సీఎం, దేవాదాయ మంత్రి భక్తులకు క్షమాపణ చెప్పాలి.**

**-దాడి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలి. -బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆగ్రహం.**

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 10:**
పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో, మల్లన్న దర్శనానికి వచ్చిన శివ స్వాములు, భక్తులపై పోలీసులు జరిపిన అమానుష లాఠీఛార్జ్‌ను భారతచైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ తీవ్రంగా ఖండించారు. ఇది ప్రభుత్వ అహంకారానికి, ఆలయ అధికారుల చేతకానితనానికి పరాకాష్ట అని ఆయన అభివర్ణించారు. దైవ దర్శనానికి వచ్చిన భక్తులను పశువుల కంటే హీనంగా చూడటం, శాంతియుతంగా నిరసన తెలిపిన స్వాములపై లాఠీలు ఝుళిపించడం క్షమించరాని నేరమని ఆయన అన్నారు.



**అధికారుల వైఫల్యం.. భక్తులపై దాడి**

ఆలయ సిబ్బంది నిర్వహణ లోపం వల్లే ఈ దారుణమైన పరిస్థితి తలెత్తిందని రామచంద్రయాదవ్ స్పష్టం చేశారు. గంటల తరబడి భక్తులను క్యూలైన్లలో నిలబెట్టి, వారి సహనాన్ని పరీక్షించారని, కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. అధికారుల వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి, దర్శనం కోసం ఆవేదనతో ముందుకు వచ్చిన భక్తులపై విచక్షణారహితంగా దాడి చేయడం ఏ రకమైన పాలన అని ఆయన ప్రశ్నించారు.
లిదాడి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలిలి భక్తులపై, మాల ధరించిన శివ స్వాములపై లాఠీలతో దాడి చేసిన పోలీసు సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులే భయోత్పాతాన్ని సృష్టించడం దారుణమన్నారు. ఈ ఘటనపై కేవలం విచారణతో సరిపెట్టకుండా, బాధ్యులైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



**హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి**

ఈ సిగ్గుచేటు ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ, ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖా మంత్రి తక్షణమే యావత్ హిందూ సమాజానికి, శివ స్వాములకు బహిరంగ క్షమాపణ చెప్పాలని రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. దేవాలయాలను ఆదాయ వనరులుగా కాకుండా, భక్తుల విశ్వాసానికి, మనోభావాలకు సంబంధించిన పవిత్ర స్థలాలుగా చూడాలని ప్రభుత్వానికి హితవు పలికారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

# ఎస్పీ కార్యాలయం వద్ద తప్పిన పెను ప్రమాదం.

**పోలీసు బస్సులో ఉన్న 25 మంది సురక్షితం.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 10:**
గేటుకు అనుకుని ఉన్న కరెంటు పోల్ ను బస్సు తీగలకు తగలటం వల్ల వెంటనే విద్యుత్ ఆగిపోయినది. ఈ తప్పిదములో పోలీసు వారు అందరు సురక్షితంగా బయటపడ్డారు. ఉన్నత అధికారులు విద్యుత్ అధికారులను పిలిపించి వెంటనే పోలుకున్న వైర్లను తీసివేసి కొత్త స్తంభాని కి శ్రీకారం చుట్టునున్నారు.
ఇప్పటికైనా అధికారులు సి.ఎస్.ఐ. స్కూలు వద్ద ఆర్టీసీ కాలనీలో పెను ప్రమాదానికి ముప్పు ఉంచిన ట్రాన్స్ఫారం వద్ద ఎన్నో మార్లు దుర్ఘటనలు జరిగినప్పటికీ ఇంతవరకు రాజకీయ నాయకులు గాని అధికారులు కానీ మున్సిపల్ కమిషనర్ వారు మేలుకొనక పోవడం చాలా దురదృష్టకమని ఆర్టిసి కాలనీవాసులు కు చర్చనీయాంశంగా మారినది. వెంటనే మున్సిపల్ అధికారులు ఉన్నత అధికారులకు తెలియపరచి అక్కడ ఉండేటువంటి ట్రాన్స్ఫార్మ్ ను ప్రక్కకు మార్చవలసిందిగా స్కూలు విద్యార్థులు ఎన్నో మార్లు అటువైపు వెళ్లి ప్రమాదం నుంచి తప్పించుకున్న దాఖలాలు చాలా గలవు. సమస్య ఎదురైనప్పుడు దాని తీర్చడానికి అధికారులు ముందుకు రావాలి గాని జరిగినప్పుడు చూద్దాంలే అంటే ఇంకా ఏదో జరిగిపోయినటువంటి సమస్య ఎదురు కాకపోక ముందే అధికారులు మేల్కొని తక్షణం మరమ్మత్తులు చేయగలరని ప్రజలు కోరుకుంటున్నారు.




# శ్రీశైలంలో శివభక్తులపై లాఠీచార్జ్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమా..?

**..పోలీసులు,దేవస్థాన పాలక మండలిపై ఎన్ హెచ్ ఆర్ సి కు ఫిర్యాదు..!**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఫిబ్రవరి10:**
దేశ ప్రసిద్ధ మహా పుణ్యక్షేత్రమైన శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానంలో చోటు చేసుకున్న లాఠీచార్జ్ ఘటన రాష్ట్ర ప్రభుత్వానికి తలవంచుకునే పరిస్థితిని తెచ్చిపెట్టింది. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా దర్శనానికి వచ్చిన శివభక్తులపై పోలీసులు లాఠీలతో విరుచుకుపడడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనను మానవ హక్కుల ఘోర ఉల్లంఘనగా పేర్కొంటూ సీనియర్ న్యాయవాది ఫణీంద్రనాథ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌ను ఆశ్రయించారు. భక్తుల భద్రత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వానికి చెందిన పోలీసు యంత్రాంగం పవిత్ర క్షేత్రంలో భక్తులపై బలప్రయోగానికి దిగడం ఏ రాజ్యాంగబద్ధ పాలనలోనూ సమర్థనీయం కాదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎలాంటి హెచ్చరికలు లేకుండా, ముందస్తు ప్రణాళికలు లేకుండా లాఠీచార్జ్ చేయడం ద్వారా భక్తుల ప్రాణాలతో చెలగాటమాడినట్టేనని విమర్శించారు. భారీ సంఖ్యలో భక్తులు వస్తారని ముందే తెలిసినా, ప్రభుత్వం సరైన భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ నిర్వహణ, పోలీస్ సమన్వయం చేయడంలో ఘోర నిర్లక్ష్యం వహించిందని న్యాయవాది ఫణీంద్రనాథ్ స్పష్టం చేశారు. ఈ నిర్లక్ష్యానికి మూల్యం శాంతియుతంగా దర్శనానికి వచ్చిన భక్తులే చెల్లించాల్సి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, వృద్ధులు, దచిన్నారులు కూడా ఈ లాఠీచార్జ్‌లో గాయపడి భయాందోళనలకు గురయ్యారని, ఇది ప్రభుత్వ అమానవీయ ధోరణిని బట్టబయలు చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. భక్తులపై లాఠీచార్జ్ చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందనే విషయంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై స్వతంత్ర, నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులైన పోలీసు అధికారులపై, దేవస్థాన పాలక మండలి సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ హెచ్ ఆర్ సిను కోరారు. అలాగే గాయపడిన భక్తులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ధర్మ పరిరక్షణ అంటూ ప్రకటనలు చేస్తూ, మరోవైపు పవిత్ర క్షేత్రాల్లో భక్తులపై లాఠీలు ఝుళిపించడం ఏ ప్రభుత్వ విధానమని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటన శ్రీశైలం దేవస్థాన ప్రతిష్ఠకే కాదు, రాష్ట్ర ప్రభుత్వ విశ్వసనీయతకూ గట్టి దెబ్బగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.
ఈ ఘటనపై ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాధ్యత తీసుకుంటుందా..?
లేదా మరో ఘటన జరిగే వరకు మౌనం పాటిస్తుందా..? అన్న ప్రశ్నలు రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీస్తున్నాయి.




Complaint Copy of HRCnet https://hrcnet.nic.in/HRCNet/public/webcomplaint.aspx

National Human Rights Commission
Manav Adhikar Bhawan Block-C, GPO Complex, INA,, DELHI -110023

S. PANENDRANATH,
25-566, SRINIVASA NAGAR, NANDYAL TOWN NANDYALA , ANDHRA PRADESH
Dated: 10/02/2026

Dear S. PANENDRANATH,
The Commission has recieved your complaint and it has assigned diary number as **3122/IN/2026** with the following details:-

**Complainant Details**

| | | | |
|---|---|---|---|
| Name: | S. PANENDRANATH | | |
| Mobile: | 9866862962 | Email: | phani_sun@rediff.com |
| Address: | 25-566, SRINIVASA NAGAR, NANDYAL TOWN | | |
| District: | NANDYALA | State: | ANDHRA PRADESH |

File Uploaded suceesfully ( newspublication.pdf )

**Victim Details**

| | | | |
|---|---|---|---|
| Victim Name: | DEVOTEES OF SRISAILAM IN NANDYAL DISTRICT | Gender: | Both |
| Religion: | Hindu | Cast: | Unknown |
| Address: | SRISAILAM518101 | | |
| District: | NANDYALA | State: | ANDHRA PRADESH |

**Incident Details**

| | | | |
|---|---|---|---|
| Incident Place: | at srisailam | Incident Date: | 09/02/2026 |
| Incident Category: | RELIGION/COMMUNAL VOILENCE | | |
| Incident District: | NANDYALA | Incident State: | ANDHRA PRADESH |
| Is it filed before any Court / State HRC | No | | |
| Incident Details: | THE POLICE AUTHORITIES OF NANDYAL DISTRICT INDISCRIMINATELY AND MERCILESSLY ATTACKED THE DEVOTEES WHO ARE IN SHIVA DIKSHA OF SRI SRISAILA BRAMARAMBIKA MALLIKARJUNA SWAMY DEVASTHANAM WHILE THEY ARE IN QUEUE TO OFFER IRUMUDI TO THE LORD SRI MALLIKARJUNA SWAMY ON 09-02-2026. THE POLICE AUTHORITIES OF SRISAILAM, NANDYAL DISTRICT INDISCRIMINATELY ATTACKED AND BET THE DEVOTEES WITH LATIS. THE TEMPLE ADMINISTRATION OF SRISAILAM FAILED TO PROVIDE COMMON AND PROPER AMINITIES TO THE DEVOTEES WHO ARE IN SHIVA DIKSHA AND THE TEMPLE ADMINISTRATION DEPARTMENT WITHOUT FOLLOWING THE DUE RULES AND REGULATIONS AND ISSUED UNETHICAL AND UNDEMOCRATICAL AND UN- CONSTITUTIONAL ORDERS TO THE POLICE DEPARTMENT AND BASING ON SUCH UNETHICAL AND UNDEMOCRATICAL AND UN- CONSTITUTIONAL ORDERS ISSUED BY THE TEMPLE ADMINISTRATION THE POLICE AUTHORITIES UNETHICAL AND UNDEMOCRATICAL AND UN- CONSTITUTIONALLY ATTACKED AND BET THE DEVOTEES WHO ARE IN SHIVA DEEKSHA AND WHO ARE IN QUEUE LINE AT SRISAILAM DEVASTHANAM ON 09-02-2026 TO OFFER IRUMUDI TO LORD MALLIKARJUNA SWAMY. IN SOUTH INDIA THE DEVOTEES UNDERWENT SHIVA DEEKSHA WITH UTMOST REVERENCE AND FOLLOWED DUE PROCEDURE CONTEMPLATED IN VEDAS AND THE DEVOTEES OF SHIVA DEEKSHA OFFERED POOJAS | | |

# శ్రీశైలంలో శివభక్తుల ఆర్తనాదం..!

**విఐపిలకే దర్శనం -కాలి నడకన వచ్చిన భక్తులకు అవమానం.!**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఫిబ్రవరి 10:**
శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో శివభక్తులు ఎన్నడూ చూడని దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. నిష్ఠతో, నియమాలతో, ఇరుముడి కట్టుకుని కొందరు భక్తులు తమ స్వగ్రామాల నుంచి కాలి నడకన శ్రీశైలానికి చేరుకున్నా వారికి కనీస దర్శన భాగ్యమే దక్కకపోవడం తీవ్ర ఆగ్రహానికి కారణమైంది.
భక్తులు గంటలకొద్దీ క్యూ లైన్లలో నిలబెట్టబడి, తాగడానికి నీరు కూడా అందించకపోవడం బాధాకరమని శివభక్తులు వాపోతున్నారు. మరోవైపు విఐపి దర్శనాలకు మాత్రం అధికారులు ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రాధాన్యత ఇవ్వడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. నిష్ఠతో ఇరుముడి ధరించిన కొందరు శివ స్వాములు దర్శనం దక్కకపోవడంతో, తమ ఇరుముడిని అక్కడే ఉంచి కన్నీళ్లతో వెనుదిరిగిన ఘటనలు శ్రీశైలం చరిత్రలో మరచిపోలేని సంఘటనగా మారాయి. “ఇదేనా సనాతన ధర్మం?” అంటూ భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి పవిత్ర పర్వదినాల్లో విఐపి దర్శనాలను పూర్తిగా రద్దు చేసి, ముందుగా సాధారణ శివభక్తులకు దర్శనం కల్పించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే భక్తుల ఆగ్రహం మరింత ఉద్ధృతమయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. శ్రీశైలం దేవస్థాన అధికారులు ఇప్పటికైనా స్పందించి, భక్తుల విశ్వాసానికి తూట్లు పొడిచే ఈ విధానాన్ని మార్చాలని శివభక్తులు కోరుతున్నారు.

# నేటినుంచి ఆర్ఆర్‌బి పరీక్షలు

విజయవాడ,**ఫిబ్రవరి 10ఆంధ్ర ప్రగతి**
దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే రీజియన్లలో ఆర్ఆర్‌బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్ష బుధవారం నుచి ప్రారంభంకానుంది. ఇందుకు సంబంధించి మాక్ టెస్టులను రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు డైరెక్ట్ లింక్ ద్వారా ఉచిత మాక్ టెస్ట్‌లు రాయవచ్చు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఎలాంటి పాస్‌వర్డ్ లేకుండా ఈ ఉచిత మాక్ టెస్టును ఉపయోగించుకోవచ్చు. 11, 12 తేదీల్లో ఆన్‌లైన్ విధానంలో ఆర్ఆర్‌బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు అడ్మిట్ కార్డులను సైతం ఇప్పటికే బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపరిచింది.
కాగా భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు దేశ వ్యాప్తంగా గల అన్ని రైల్వే జోన్లలో మొత్తం 368 పోస్టులతో సెక్షన్ కంట్రోలర్ పోస్టుల భర్తీకి ఈ నియామక పక్రియ చేపట్టింది. డిగ్రీతో ఈ నియామకాలను భర్తీ చేయనుంది. రామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ యూజీ 2026) పరీక్షకు సంబంధించి దరఖాస్తుల సవరణకు ఫిబ్రవరి 11 వరకు అవకాశం ఇచ్చింది. దరఖాస్తుల్లో తప్పుల సవరణకు రేపటితో గడువు ముగియనుంది. ఇక సీయూఈటీ యూజీ ప్రవేశ పరీక్ష మే 11 నుంచి 31 మధ్య ఆన్‌లైన్ విధానంలో దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో జరగనుంది. ఈ పరీక్ష ద్వారా కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థల్లో 2026-27 విద్యాసంవత్సరానికి పలు యూజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మొత్తం 13 భాషల్లో 37 స్జబెక్టులకు ఈ పరీక్ష జరనుంది.

# మరో ఇద్దరు చిన్నారులకు పవన్ అండ

**వారి బాధ్యతలను తీసుకుంటున్నట్లు ప్రకటన**



అమరావతి,**ఫిబ్రవరి 10ఆంధ్ర ప్రగతి** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. మరో ఇద్దరు అనాథ చిన్నారులకు ఆసరగా నిలిచారు.. పిఠాపురం నియోజకవర్గం ప్రజలందరినీ తన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్న పవన్ కల్యాణ్.. ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా.. అది చిన్నదయినా.. పెద్దదయినా.. తక్షణం స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గవ్యాప్తంగా 42 మంది అనాథ చిన్నారులకు తన జీతం మొత్తాన్ని ఆర్థిక సాయం రూపంలో అందిస్తున్న ఆయన.. తాజాగా మరో ఇద్దరు చిన్నారుల బాధ్యతను స్వీకరించారు. పిఠాపురం మండలం మాధవపురం గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు రెండేళ్ల క్రితం తండ్రిని, ఇటీవల తల్లిని కోల్పోయారు.
ఉండటానికి ఇల్లు కూడా లేక ఇబ్బందిపడుతున్న వారి దుస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా ఓ వీడియో సందేశం పంపారు. ఆ చిన్నారుల వేదన పవన్ కల్యాణ్‌ని కదిలించింది. ఆ చిన్నారులకు ప్రతి నెలా రూ. 5 వేల చొప్పున.. ఇద్దరికీ రూ. 10 వేలు అందించాలని తన కార్యాలయ అధికారులని ఆదేశించారు. ఏ ఆధారం లేని చిన్నారులకు తక్షణం ఇల్లు కట్టించి ఇచ్చే ఏర్పాటు చేయాలని సూచించారు. ఇద్దరు చిన్నారులను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీల్లో చేర్పించే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆ బాధ్యతను కాకినాడ జిల్లా కలెక్టర్ కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అప్పగించారు.

# వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ



న్యూఢిల్లీ,**ఫిబ్రవరి 10ఆంధ్ర ప్రగతి**
వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సీబీఐ నమోదు చేసిన కేసును కొట్టివేయాలన్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థ నమోదు చేసిన అభియోగాలను సీబీఐ ప్రత్యేక కోర్టు పరిగణనలోకి తీసుకుందని.. దానికి గల కారణాలు చెప్పలేదంటూ వాన్‌పిక్ యాజమాన్యం తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేయడంతో వాన్‌పిక్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పందిస్తూ.. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. దీనిపై విచారణకు నిరాకరిస్తూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.